# 8

## విజయవంతమైన మీ వివాహానికి ...

# లైంగిక సమస్యలను పరిష్కరించుకొనుడి

వివాహములో లైంగిక పరమైన సమస్యలుంటాయని ప్రత్యేకంగా ఎవరికి చెప్పవలసిన అవసరం లేదు. చాలామంది వివాహితులైనవారు ఏదో ఒక స్థాయిలో లైంగిక పరమైన సమస్యలను అనుభవిస్తూనే ఉన్నారు. అనేక జంటలు చివరికి క్రైస్తవులైన వారు కూడా వారి జీవితములోని ఈ భాగమునకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకొనుటలో విఫలమగుచున్నారు. కాబట్టి అనేక వివాహాలు కూలిపోతున్నాయి.

అటువంటి సమస్యలు ఎలా పరిష్కరించబడతాయి? మీ జీవితములో మీరు వివాహము చేసుకొన్నప్పుడు, తలెత్తు లైంగిక సమస్యలను ఎలా పరిష్కరించుకొందురు?

ఈ ప్రశ్నకు సమాధానమిచ్చుటకు ఈ పాటములో సామాజిక వేత్తలు మనస్తత్వ శాస్త్రవేత్తలు, వివాహ సలహాదారులు, లేదా కుటుంబ నిపుణులులాంటివారి పరిశోధనలలో కనుగొనబడిన వాటిని ప్రాథమికంగా తీసుకొనలేదు గానీ వివాహములో తలెత్తు సమస్యలను పరిష్కరించుకొనుటకు సహకరించులాగున శృంగారము మరియు దానిలోని సమస్యలను పరిష్కరించుకొనుటకు బైబిలేమి చెప్పుచున్నదో అందించుటయే ఈ పాటము యొక్క లక్ష్యము. శృంగారమును గూర్చి బైబిలేమి బోధించుచున్నది?

### శృంగారమనేది సాధారణమైనది మరియు మంచిది

మొదటిగా, శృంగారమనేది మంచిదని బైబిల్ తెలియజేస్తుంది. ఇది సాధారణమైనది: ఒకడు తనతో సహజీవనం చేసేవారితో లైంగిక సంబంధమును కలిగియుండుటయనేది, భోజనము చేయుట, నిద్రించుట, మరియు మనుష్యుల ఇతర కార్యక్రమాలవలే అది కూడా మానవుని జీవితములో భాగము. శృంగారాన్ని జీవితములో సాధారణమైనదిగా పరిగణించడము ద్వారా బైబిల్ ఆ విషయాన్ని గూర్చి ఈ విధమైన అర్థమును సూచించుచున్నది. సరియైన సందర్భాలలో బైబిల్ శృంగారాన్ని గూర్చి సిగ్గుపడకుండా, వాస్తవమైన విషయముగా మాట్లాడుచున్నది.

ఏది ఏమైనప్పటికి బైబిల్ శృంగారమనేది సాధారణమైనదే, ఆలోచనకుమించి శృంగారమనేది మంచిదైనదిగా అందించుచున్నది. దేవుడు మానవుని సృజించినప్పుడు, సమస్తము "చాలా మంచిదిగానుండెను" అని చెప్పాడు (ఆదికాండము 1:31). ఈ మాట లలో మనుష్యునిలోని శృంగారమనే భాగము కూడా చేర్చబడింది.

"నరుడు ఒంటరిగా యుండుట మంచిదికాదు" అని దేవుడు చెప్పాడు (ఆదికాండము (2:18ఎ). సాటియైన సహాయముగా స్త్రీని నిర్మించుట (ఆదికాండము 2:18బి; KJV) స్త్రీని "పురుషునికి సాటియైన సహాయముగా చేయుట ద్వారా పురుషుని యొక్క అవసరము తీరునట్లుగా లైంగిక పరముగా ఒక విభిన్నమైన మరియు పరస్పర సహకారాన్ని ఏర్పరచెను. నరుడు ఒంటరిగా యుండుట మంచిది కాకపోతే" అతను వివాహములో స్త్రీతో ఏకమై

శృంగారములో కూడా ఆమెతో ఏకమగునట్లు అతడు ఆ స్త్రీతో కూడా నుండుట మంచిది. యేసు తాను సృజించిన సృష్టిని చూచి "వారిద్దరును ఏకశరీరముగా ఉందురు" అని చెప్పెను (మత్తయి 19:5బి). వివాహము మరియు వివాహములో శృంగారమనేవి దేవుని యొక్క కుమారునిచే సమ్మతించబడ్డాయి. కాబట్టి ఇవి సాధారణమైనవి మాత్రమే కాదుకానీ మంచిది కూడా.

శృంగారమనేది మంచిదనే ఆలోచన కొన్ని సార్లు మరచిపోబడుతుంది. కొన్ని సార్లు క్రైస్తవులు శృంగారమనగా నీచమైనది, అసభ్యమైనది మరియు కల్మషమైనది అనే ఆలోచనను కలిగియున్నారు. కొంతమంది దీనిని కావాలని చేసేతప్పుగా, మంచిదికానిదానివలె, మానవ జాతిని కొనసాగించుటకు మాత్రమే అవసరమైనదిగా చూస్తారు కానీ దీని నుండి సంతోషాన్ని పొందుట ఒక పాపముగా చూస్తారు. ఎక్కడైనా యీలాంటి ఆలోచన పుట్టితే, అది బైబిల్ నుండి వచ్చినది కాదు; దేవుని నుండి వచ్చినది కాదు.

యౌవ్వనస్థులు వివాహము చేసుకొనేటప్పుడు శృంగార కార్యక్రమనేది సాధారణమైనదని మరియు మంచిదని గ్రహించుటలో కొంత సమస్యను కలిగియుంటారు. జీవితమంతయు జారత్వమునుండి దూరముగా ఉండాలని మాత్రమే వారికి బోధించబడ్డారు. వివాహమునకు ముందు ఏది నిషేదించబడిందో వివాహము తరువాత దానిని ఒప్పుగా గ్రహించుట వారికి కొంచెము కష్టముగా ఉండియుండవచ్చు. ఏదైతే నిషేదించబడిందో అది ఇప్పుడు అనుమతించబడింది. వారు దేవుని యొక్క సంకల్పాన్ని నెరవేర్చవలయునంటే వివాహములో లైంగికముగా ఏకమగుటను తప్పక గుర్తించాలి మరియు ఆ ఉద్దేశముతో దానిని అనుమతించవలెను.

పరమగీతములు శృంగారమును గూర్చి చెప్పుచూ, లైంగిక సంబంధాన్ని సంతృప్తి పరుచుటయనేది, (a) పరస్పర ఆకర్షణ, (b) ఒకరునొకరు కావాలని కోరుకొనుట, (c) ప్రేమ పూర్వకమైన మాటలను ఇచ్చిపుచ్చుకొనుట మరియు (d) ప్రేమ వంటి క్రియల[1] యొక్క ఫలితమే. బైబిలు శృంగార సంబంధమైన పుస్తకము కాదుకానీ వివాహములోని ఇరువురికి తమ వివాహాన్ని శృంగారమయము చేసుకొనటానికి ఈ పుస్తకములో మాటలను ఉపయోగించవలెను.

## శృంగారము తప్పుగా ఉపయోగించుట నిలిపివేయవలెను

రెండవదిగా, లైంగికవాంఛను దురపయోగము చేయుటవలన వచ్చు ఫలితము పాపము మానవునిలోని ఇతర కోరికలవలే ఈ కోరిక కూడా ఖండించబడినది.[2] లైంగిక వాంఛయనేది తప్పు కాదు కానీ లైంగిక వాంఛనాలను దురపయోగము చేయుటయనేది తప్పు.

పాతనిబంధన అనేకమైన లైంగిక పాపములను, లైంగికవాంఛనాలను తప్పుడు మార్గములో తీర్చుకొనుటను ఖండించింది. లైంగిక సంబంధమైన పాపములో వ్యభిచారము స్వలింగ సంపర్కము, వారి వరసలు తప్పుట, పశుప్రాయత మొదలైనవి[3] కలవు. బహుశా ఇవన్నియు కూడా నూతన నిబంధనలో జారత్వము (NASB) లేదా వ్యభిచారము (KJV) అని అర్థమిచ్చు గ్రీకు పదమైన (*porneia*)లో చేర్చబడినాయి.[4]

ప్రత్యేకముగా, వివాహమనేది చెడిపోయిన లేదా కూలిపోయిన భార్యభర్తలు ఇరువు వ్యభిచారము చేయకుండా ఉండవలెను. ఏది ఏమైనప్పటికి వ్యభిచార పాపము వివాహాన్ని

కూల్చివేయును. మీరు వివాహము చేసుకొన్నప్పుడు మీరు మీ జీవిత కాలమంతయు మీరు మీ భార్యకు మాత్రమే చెందినవారుగా ఉంటూ ఒకరికొకరు విశ్వాసముగా నుండవలసినవారై యున్నారు. చాలా తరుచుగా వివాహములనేవి కూలిపోతూ వుంటాయి ఎందుకనగా, వివాహములో భాగస్వాములలో ఎవరో ఒకరు ఈ ప్రమాణాలపట్ల అవిశ్వాసులైయుంటారు.[5]

వ్యభిచారమును నిరోధించుటయనేది అనివార్యము కాబట్టి భార్యభర్తలు ఈ క్రింది ముందు జాగ్రత్తలను పాటించవలెను.

(1) *మీరు శోధించబడే అవకాశము గల పరిస్థితులను నిరోధించండి.* ప్రతికూల లింగముతో మీరు ఒంటరిగా ఉండ కుండునట్లు జాగ్రత తీసుకో. మిమ్మలను ఆకర్షించు వారు ఎంత జాలిగలవారైనప్పటికిని మీ భౌతిక సమస్యలను గూర్చి లేదా మీ చింతను గూర్చి వారితో పంచుకొనుట మానుడి. ఎవరైన ఒకరు మీ పట్ల అక్రమమైన ఆసక్తిని కనపరిస్తే ఆవ్యక్తిని మీ యొద్దనుండి తొలగించండి.[6]

(2) *మీ సొంత భార్యతోగాని లేదా భర్తతోగాని లైంగిక సంతృప్తి పొందటానికి ఆసక్తిని కలిగియుండుడి.* మీరు అతనితోగాని ఆమెతోగాని దూరముగా ఉన్నప్పుడు మీరు మరలా కలుసుకొన్నప్పుడు కలుగు అనుభూతిని గూర్చి ఆలోచించండి.

(3) *మీ భాగస్వామిని సంతృప్తిపరచుటకు ప్రయత్నించండి.* లైంగిక సంబంధములో మీరు ఒకరు మాత్రమే సంతృప్తిని పొందుటకు ప్రయత్నించకండి మీరిరువరు కలిసినప్పుడు మీ భాగస్వామి గొప్ప సంతోషాన్ని పొందు మార్గముల కొరకు వెతకండి. మీ జీవితములో మీరు లైంగిక సంబంధమును బలపరుచుట ఎట్లో నేర్చుకొనుటకు మీరు ఇద్దరు కలిసి జీవించు పరిశోధన స్థలము వంటి సమయాన్ని గూర్చి ఆలోచించండి.[7]

అన్నిటికంటే పైగా క్రైస్తవులైన వారు లైంగిక సంతృప్తిని గూర్చి ప్రపంచములోని వారికంటే భిన్నముగా ఆలోచించవలసినవారై యున్నారు. లోక సంబంధికులు గొప్ప ప్రేమికుని గూర్చి మాట్లాడేటప్పుడు సాధారణముగా వారు అనేక మంది భాగస్వాములచే లైంగిక సంబంధాన్ని కలిగియున్న వ్యక్తిని గూర్చి మాట్లాడుతారు. అయిననూ వివాహములో ఒకరికొకరు కట్టుబడినవారు, జీవిత కాలమంతయు ఒకరికొకరు విశ్వాసులుగా ఉండిపోయిన వారు మరియు వారు కలిగియుండిన జీవిత కాలములో ఒకరికొకరు లైంగిక కోరికలను సంతృప్తిపరచువారే నిజమైన ప్రేమికులని క్రైస్తవులు ఎరుగుదురు.

### మనము ఎన్నడు భార్య లేదా భర్త యొక్క శృంగారాన్ని నిరుత్సాహపరచకూడదు

మూడవదిగా, భార్యాభర్తలలో ఎవరును ఒకరి యొక్క కోరికలను ఇంకొకరు నిరుత్సాహపరచ కూడదని బైబిల్ చెప్పుచున్నది. 1 కొరింథీయులకు 7:1–5లో పౌలు ఇలా చెప్పాడు,

> మీరు వ్రాసినవాటి విషయము: స్త్రీని ముట్టకుండుట పురుషునికి మేలు. అయినను జారత్వములు జరుగుచున్నందున ప్రతివానికి సొంతభార్య యుండవలెను, ప్రతి స్త్రీకి సొంతభర్త యుండవలెను. భర్త భార్యకును ఆలాగుననే భార్య భర్తకును వారి వారి ధర్మములు నడుపవలెను. భర్తకేగాని భార్యకు తన దేహముపైని అధికారము లేదు; ఆలాగున భార్యకేగాని భర్తకు తన దేహము పైని అధికారము లేదు. ప్రార్థనచేయుటకు

మీకు సావకాశము కలుగునట్లు కొంతకాలమువరకు ఉభయుల సమ్మతి చొప్పుననే తప్ప, ఒకరినొకరు ఎడబాయకుడి; మీరు మనస్సు నిలుపలేకపోయినప్పుడు సాతాను మిమ్మును శోధింపకుండునట్లు తిరిగి కలిసికొనుడి.

ఈ వాక్యభాగము వివాహములో తలెత్తు అనేక లైంగిక సంబంధమైన సమస్యలను నివారించడానికి సహకరించగల అనేక వాస్తవాలను అందించుచున్నది:

(1) *శృంగారమనేది సంతానోత్పత్తికాక వేరొక ఉద్దేశమును కలిగియుంది అని బోధించుచున్నది.* స్త్రీ పురుషులు లైంగిక వాంఛనాలను కలిగియున్నారని ఈ వాక్యభాగము గుర్తుంచుచున్నది. శృంగారమనేది కేవలము పిల్లలను కనడానికి అనే ఉద్దేశమునకు ఈ వాక్యము వ్యతిరేఖము. వివాహములో లైంగిక సాన్నిహిత్యము అనేది అనేక ఉద్దేశములను కలిగియుండి శృంగారమనేది పిల్లలను కనడానికి జీవసంబంధమైన అవసరాలను తీర్చుకొనుటకు మాత్రమే కాక మానసిక అవసరాలను కూడా సంతృప్తి పరచుతుంది.

(2) *స్త్రీ పురుషులు ఇరువురు లైంగిక వాంఛనాలను కలిగియున్నారని ఈ వాక్యభాగము భోధించుచున్నది.* ఆధునిక కాలము వరకు అనేకులు కేవలము పురుషుడు మాత్రమే లైంగిక వాంఛనాలను కలిగియుండవలసినవాడును, మరియు కలిగియుండవలెను అని అనుకొనేవారు.

(3) *భార్యభర్తలలో ఎవరికీ కూడ తమ శరీరముపై తమకు అధికారము లేదు.* కానీ పురుషుడికి స్రీ దేహము పై అధికారము కలదు. అటువలనే పురుషునికి తన శరీరీముపై అధికారము లేదు కానీ అట్టి అధికారమును స్త్రీ కలిగియుంది అనే వాస్తవము, ఆధారపడి పౌలు ఈ సూచన చేస్తున్నాడు. శృంగారాన్నీ ఒక ఆయుధమువలెనో లేదా ఒక శిక్షలా శృంగారాన్ని పట్టియుంచుటయనేది దైవప్రేరేపితుడైన అపొస్తలుడైన పౌలుచే ఖండించబడింది.

(4) *అయితే ఈ నియమానికి ఒక మినహాయింపును అందించుచున్నది.* స్త్రీ పురుషులు శృంగారమునుండి దూరముగా ఉండవచ్చుకానీ మూడు ప్రాముఖ్యమైన షరతులపై మాత్రమే ఆ మినహాయింపు వర్తించును. స్త్రీ పురుషులు గనుక ఒకరికొకరు ఎడబాసియుండవలసివస్తే అది (a) కేవలము ప్రార్ధనాపరమైన కారణాలను బట్టి మిమ్ములను మీరు ప్రార్థనలో నిలుపుకొనుటకు ఇరువురి సమ్మతి పై ఒకరినొకరు ఎడబాయవచ్చు, (b) కేవలము కొంతకాలము వరకు మాత్రమే, (c) ఇద్దరి సమ్మతిపై మాత్రమే ("సమ్మతిపై"). వివాహితులైనవారు క్రమము తప్పకుండా లైంగిక సాన్నిహిత్యమును అనుభవించవలసినవారై యున్నారని కోరుకున్నాడు.

## వివాహమనేది కేవలము శృంగారము కొరకు కాదని మనము తప్పక గుర్తించుకొనవలెను

నాలుగవదిగా, వివాహములో శృంగారమనేది మాత్రమే ఉండవలెనో లేదా అది మాత్రమే ప్రాముఖ్యమైనదనో బైబిలు బోధించుట లేదు. భార్య భర్తలైన ఏ ఒక్కరు లైంగిక బంధాన్ని వ్యక్త పరచకూడదు అని ఈ వాక్యం బోధించుచున్నది. మనము శృంగారముచే నింపబడిన సమాజములో జీవించుచున్నాము. ప్రకటనలలోను మరియు వినోద కార్యక్రమాలలోను శృంగారమనేది ప్రత్యేకపరచి చూపబడుచున్నది. మంచి వివాహమునకు మంచి శృంగారమును కలిగియుండుట ఒక్కటే ప్రాముఖ్యమైనదన్నట్టుగా మరియు పానుపు గదిలో కొన్ని ప్రమాణాలు

తప్పక పాటించాలి లేకపోతే వివాహము విఫలమగునని ప్రఖ్యాత వివాహ సలహాదారులు ప్రకటించుచున్నారు.

ఈ ఆధునిక దృష్టిని బైబిల్ దృఢపరుచుచున్నదా? లేదా శృంగారమనేది సాధారణమైనది మరియు మంచిదని బైబిల్ బోధించుచున్నది. కానీ వివాహములో శృంగారమే ప్రధానమైనదని బైబిల్ ఎక్కడను సూచించుటలేదు. బైబిల్ శృంగారము అంశమును గూర్చి బైబిల్ నిశబ్దముగా లేదు అలాగే అది "ఎలా" చేయవలెనో చెప్పుటకు బైబిల్ శృంగారమునకు సంబంధించిన పుస్తకము కాదు. బైబిల్ బోధించిన ప్రకారము వివాహములో సంతోషముగా నుండుటకు ప్రజలు శృంగారమనే కార్యకలాపాలలో తప్పక విజయము పొందాలని బైబిల్ చెప్పుటలేదు.

వివాహములో కేవలము శృంగారము మాత్రమే సమస్తము కాదనే వాస్తవాన్ని ప్రత్యేకపరచి చూపబడాలి. కొన్ని జంటలు మంచి శృంగార భరితమైన జీవితాన్ని కలిగియుండవచ్చు. అయినప్పటికి వారి వైవాహిక జీవితము దుఃఖభరితమైయుండవచ్చు లేదా శృంగారమును కలిగియుండకపోవచ్చు కానీ మంచి వైవాహిక జీవితమును కలిగియుండవచ్చు. లైంగిక విషయములో నిపుణులు ఒక మంచి సంతోషభరితమైన వివాహమునకు హామీ ఇవ్వలేదు అలాగే సంతోషభరితమైన వివాహమనేది శృంగారములోని ప్రవీణతపై ఆధారపడిలేదు. కాబట్టి శృంగారములో మంచి ప్రవీణతకంటే కూడా ప్రేమ, ప్రేమ పూర్వకముగా దయతో, నిస్వార్థముగా, ఇచ్చుచూ, క్షమించుచూ, భరిస్తూ మరియు శాంతియుతముగా యుండుట చాలా ప్రాముఖ్యమైనది. ఒక జంట ఈ విధమైన లక్షణాలను అవలంభించుచుంటే వారు సంతోషకరమైన వివాహన్ని కలిగియుందురు.

కాబట్టి వివాహములో శృంగారమనేది సమస్త విషయాలలో ఒకటిగా చూడవలెను. జీవితములోని ప్రతి భాగములో భార్యభర్తలు దయకలిగినవారై ఒకరికొకరు పరిగణ లోనికి తీసుకొనవలెను. వారు ఒకరితో నొకరు ప్రేమతో మాట్లాడుచూ ఒకరునొకరు సంతోషపరుచుటకు వారిని వారు అర్పించుకోవాలి.

**ముగింపు**

దేవుని మార్గములు సంతోషమును తెచ్చిపెట్టును! ఆయన మార్గదర్శకత్వములు జీవితములోని అన్ని విషయాలలో చివరకు శృంగారమనే భాగములో కూడా సంపూర్ణతను తెచ్చిపెట్టును. శృంగారమును గూర్చి బైబిలేమి చెప్పుచున్నదో అర్థము చేసుకొని దానిలోని మెలుకువలను అనుసరిస్తే అప్పుడు వారు దాదాపు సంతృప్తికరమైన లైంగిక సంబంధాన్ని కలిగియుందురు.

దేవుని నియమాలకు విధేయులగుటవలన మనకు సంతోషమును మరియు పరిపూర్ణతను తీసుకొని వస్తాయి అనే విషయమును మనము చూచిననూ చూడక పోయిననూ మనము వాటిని తప్పక అంగీకరించవలెను! దేవుడు ఇంకనూ దేవుడై యున్నాడు. మరియు మనమాయనను సంతృప్తిపరచుటకు ఆయన సంకల్పమును తప్పక చేయవలెను. జీవితములోని మిగిలిన అన్ని విషయాలవలెనే వివాహము మరియు లైంగిక సంబంధమును గూర్చి ఇది వాస్తవము!

---

సూచనలు

[1]పరమగీతములోని ఇద్దరు ప్రేమికులు ఒకరి యొక్క సౌందర్యాన్ని ఇంకొకరు ఘనపరుచుకుంటారు. (అతను ఆమెను వర్ణించుటను 1:10, 15, 16; 2:14; 4:1–7, 9–15; 6:4–9; 7:1–9లో చూడగలము; అలాగే ఆమె అతనిని, 1:15; 2:3, 4, 8, 9; 5:10–16 వచనాలలో వర్ణించుచున్నది.) వారు ఒకరికొకరు ఆపేక్షించుచున్నారు (3:1–4) మరియు వారు ఒకరినొకరు ఎంతగా ప్రేమించుచున్నారో చెప్పుచున్నారు (4:10; 7:10), మరియు ఒకరినొకరు ముద్దుపెట్టుకొనుట ప్రేమ పూర్వకముగా స్పర్శించుకొనుటను గూర్చి మాట్లాడుకొనుచున్నారు (1:2; 2:6; 7:6–13). [2]ఉదాహరణకు భోజనానికైన కోరికి మంచిది, అలాగే స్వయం సంతృప్తి పొందాలనే కోరిక మంచిదే అయితే యితరులను తగులభడిగా చేసుకొని స్వయంతృప్తి పొందాలని చూచుట తప్పు. [3]ఈ విధమైన పాపముల నిషేధముకొరకు, ఉదాహరణకు లేవీకాండము 20:10–17 చూడు. [4]ఉదాహరణకు, ఎఫెసీయులకు 5:3; 1 థెస్సలొనీకయులకు 4:3. చూడు *porneia* "వ్యభిచారము" అనేది "సకల విధములైన అక్రమ లైంగిక సంపర్కము" కొరకు ఉపయోగించబడింది (Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature,* 3d ed., rev. and ed. Frederick William Danker [Chicago: University of Chicago Press, 2000], 854). [5]విడాకుల కొరకు వ్యభిచారము (*porneia*) అనేది ఒకటే యుక్తమైన కారణము. మత్తయి 5:32; 19:9 చూడు. [6]కొన్ని సార్లు ఎవరైన వ్యభిచారము చేయుటకు శోధింపబడితే యోసేపు యొక్క మాదిరిని అనుసరించు (ఆదికాండము 39:12) మరియు శోధనకు మూలమైన దానికి దూరముగా పారిపోండి. [7]ఎవరైన వ్యభిచారము చేసినప్పుడు అమాయకులు అనగా ఆ వ్యభిచారములో పాపం లేక ఏమీ తెలియనివారు పూర్తిగా "అమాయకులైయుండక" పోయిననూ కానీ తప్పు చేసినటువంటి వారి యొక్క లైంగిక కోరికను తిరస్కరించియుండవచ్చు. సాధారణముగా బహు భార్యాత్వము, "అధికమైన లైంగిక వాంఛనాలను బట్టి జరుగుటలేదని" పరిశోధకులు కనుగొన్నారు. కానీ "ఇది అనేకమైన ఆకర్షణ, మరియు ఆసక్తిని బట్టి జరుగుతుంది. బహుశ అవి యిగోను (ego) సంతృప్తిపరుచుటకే గానీ లైంగిక వాంఛను తీర్చుకొనుటకైనట్టుగా చూపబడలేదు. ఇది ఎవరైనా ఒకరి యొక్క ఆసక్తి మరియు ప్రేమల యొక్క వెచ్చని కాంతిలో ఉండాలనే ఆశ తప్పు మరేది కాదు" (Jim Hawkins, *Tarnished Rings* [Shippensburg, Pa.: Treasure House, 1993], 145). సాకులేమైనప్పటికి వ్యభిచారం పాపం.